ప్రజాశక్తి

బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పిచ్చమ్మకు జగన్మోహన్‌రెడ్డి నివాళి

ప్రజాశక్తి-మేదరమెట్ల

రాజ్యసభ సభ్యులు, టిటిడి పాలకమండలి మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ వైవి. సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ సోమవారం ఉదయం మృతి చెందారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి మంగళవారం మేదరమెట్ల వచ్చి పిచ్చమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం పిచ్చమ్మకు వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత వైసిపి నాయకులు, అభిమానులు హెలిప్యాడ్ వద్ద జగన్ మోహన్‌రెడ్డితో కలిసి సుబ్బారెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. నివాళులర్పించిన వారిలో వైఎస్. విజయమ్మ, జగన్మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు ప్రణీత్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు ఆదిమూల సురేష్, అంబటి రాంబాబు, వైసిపి బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, వరికూటి అశోక్ బాబు, వరికూటి అమృతపాణి, వైసిపి అద్దంకి నియోజక వర్గ ఇన్‌ఛార్జి పాణ్యం హనిమిరెడ్డి, చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు, జోగి రమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

వైవి. సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

లక్ష్యం సాధ్యమేనా..?

- మందకొడిగా బకాయి పన్నుల వసూళ్లు
- ఆస్తిపన్ను వసూళ్లలో వెనుకబడిన బాపట్ల
- లక్ష్య సాధన కోసం అధికారుల కసరత్తు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఆర్థిక సంవత్సరం మరో 12 రోజుల్లో ముగియనుంది. పురపాలక సంఘాల్లో ఆస్తిపన్ను బకాయిల వసూళ్ళు మందగొడిగా ఉంది. జిల్లాలో బాపట్ల, చీరాల,రేపల్లే, అద్దంకి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆస్తిపన్ను వసూళ్లలో బాపట్ల మున్సిపాలిటీ వెనుకబడి ఉంది. ఇక్కడ పన్నుల వసూళ్ళ శాతం 62.13గా ఉంది. అద్దంకి మున్సిపాలిటీ పనుల వసూళ్లలో 80.73 శాతంతో ముందంజలో ఉంది. ఈ సంవత్సరంలో దాదాపు 10 నెలల పాటు పన్ను వసూళ్ళ గురించి అంతగా పట్టించుకోని మున్సిపల్ అధికార యంత్రాంగం గత నెల నుంచే పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టారు. బకాయిలు కోట్ల రూపాయల్లో ఉన్న నేపథ్యంలో ఆస్తిపన్ను వసూళ్ళ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొండి బకాయిలపై దృష్టి పెట్టారు. ఈ నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. అయినప్పటికీ జిల్లాలో పన్నుల వసూళ్ళు ఆశించిన స్థాయిలో లేదు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 60,602 అసెస్‌మెంట్ల ద్వారా రూ 28.40 కోట్ల ఆస్తి పన్ను జమ కావాల్సిఉంది. ఇప్పటి వరకూ రూ.19.18 కోట్ల మాత్రమే వసూలు చేశారు. పన్నుల వసూళ్ళ శాతం 67.55గా ఉంది.ప్రభుత్వం నుంచి 100 శాతం పన్ను వసూళ్ళ విషయమై ఒత్తిడి ఉన్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది నివాసాలు, షాపుల చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ పన్నుల వసూళ్ళు ముందుకు సాగడం లేదు. ఆస్తిపన్నుపై వడ్డీ మిన హాయింపు ప్రకటన ఉంటుందన్న ఆశతో పన్ను బకాయిదారులు వేచి చూసే ధోరణితో ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో మినహాయింపులు ఉండవని తెలుస్తోంది. బాపట్ల మున్సిపాలిటీలో రూ.7.93 కోట్ల ఆస్తిపన్నుకు గాను ఇప్పటి వరకు రూ 4.93 కోట్లు జమ అయ్యాయి.చీరాలలో రూ 11.35 కోట్ల గానూ రూ. 7.41 కోట్లు,రేపల్లెలో రూ 4.77 కోట్లకు గాను రూ3.34 కోట్లు, అద్దంకి మున్సిపాలిటీలో రూ.4.35 కోట్లకు గానూ రూ.3.51 కోట్లు వసూలు అయ్యాయి. నాలుగు మున్సిపాలిటీల్లో పాత పన్ను బకాయిలు రూ 4.09 కోట్లు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకూ రూ.88 లక్షలు మాత్రమే వసూలు అయ్యాయి.

బాపట్ల మున్సిపల్ కార్యాలయం

పురపాలక సంఘాల వారీగా ఆస్తిపన్ను వసూళ్ళు(కోట్లలో)

మున్సిపాలిటీ	వసూలు లక్ష్యం	వసూలు అయ్యింది	శాతం
బాపట్ల	రూ. 7.93	రూ .4.93	62.13
చీరాల	రూ.11.35	రూ.7.41	65.29
రేపల్లె	రూ. 4.77	రూ.3.34	69.91
అద్దంకి	రూ.4.35	రూ.3.51	80.73
మొత్తం	రూ.28.40	రూ.19.18	67.55

పోలింగ్ కేంద్రాల.. విభజనపై దృష్టి పెట్టాలి

- బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి
- రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో 1,200 మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించరాదని తెలిపారు. 1,200 కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుష ఓటర్లు 6,29,578 మంది, మహిళా ఓటర్లు 6,61,756 మంది ఉన్నట్లు తెలిపారు. 81 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 లోపు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 1,270, 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి వాటి విభజనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు రెండు కిలోమీటర్ల దూరానికి మించి ఉండరాదని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెలా నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలనిఆదేశించారు. ఓటు హక్కు కోసం ఈఏడాది జనవరి నుంచి ఇప్పటివరకూ 2,399 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో 382 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఉదరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు చెందిన 319 మంది ఓటర్లు విదేశాల్లో ఉన్నట్లు తెలిపారు. 2,187 మంది విఐపి ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వికలాంగుల ఓటర్లు 14,551 మంది ఉన్నట్లు తెలిపారు. 4,532 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1.92 లక్షల ఓట్లకు ఆధార్ అనుసంధానం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఆధార్ అనుసంధాన్ని తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఒ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, సిపిఎం నాయకుడు సిహెచ్.గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి.రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు బాలాజీ, బిఎస్‌పి నాయకులు కోటేశ్వరరావు, బిజెపి నాయకుడు రామకష్ణ, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు ఐ. మాల్యాద్రి, జనసేన పార్టీ నాయకులు శివనారాయణ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

గుణాత్మక విద్యే లక్ష్యం

- ప్రభుత్వ ఉత్తర్వులపై అభిప్రాయాలు తెలుసుకోండి
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖాధికారులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 117, డ్రాపౌట్స్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవో నెంబర్‌ను 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకోచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించి సన్నాహక మార్గదర్శకాలపై ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. అందుకనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత విద్యా శాఖల అధికారులు, పాఠశాలల అభివద్ధి కమిటీ ప్రతినిధులతో అధ్యయనం చేపట్టారన్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలుపై పిల్లల తల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకునేలా ఎంఇఒలు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ పరిధిలోని పాఠశాల కమిటీల సమావేశంలో స్కూళ్ల వివరాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించి నిర్ణయాలను లిఖితపూర్వకంగా ఆమోదం పొందే విధంగా ఎంఇఒలు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మండల, క్లస్టర్ కమిటీల ఏర్పాటు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో సంప్రదించి, తల్లితండ్రుల అంగీకారంతో పనులు

2లో

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E. P. No: 40/2019
IN
O.S.No: 112/2017

Between :
సాదినేని ప్రసన్నకుమారి ...డి.హెచ్.ఆర్
మరియు
కేశవరపు వెంకటరత్నం .... జె.డి.ఆర్

To
కేశవరపు వెంకటరత్నం D/o వెంకయ్య,
వ్యవసాయం, మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు
మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు ఈపిలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు ఈ పి నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి అనుమతితో ఆర్డర్ 21 రూల్ 66 ఆఫ్ సిపిసి ప్రకారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున ఈ విషయమై నీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ తేది:24-3-2025న ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 24-3-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

అద్దంకి : ఇట్లు
తేది:18.3.2025 **పాపసాని సతీష్**
బి.కాం,ఎల్.ఎల్.బి,
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాది, అద్దంకి
సెల్ నెం: **9951421509**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 403/2024

గోపిరెడ్డి చంద్రశేఖర రెడ్డి .. వాది
యెదరి
గుమ్మా పులిరాజు .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
గుమ్మా పులిరాజు తండ్రి పుల్లయ్య,
అక్కపల్లి గ్రామం, చోళ్లవీడు మజరా,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-03-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుకతేదీ:20-03-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 20-03-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 402/2024

గోపిరెడ్డి చంద్రశేఖర రెడ్డి .. వాది
యెదరి
గుమ్మా పులిరాజు .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
గుమ్మా పులిరాజు తండ్రి పుల్లయ్య,
అక్కపల్లి గ్రామం, చోళ్లవీడు మజరా,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-03-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుకతేదీ:20-03-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావానువిమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 20-03-2025 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

గుణాత్మక విద్యే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ అమలుపై శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంఇఒలను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా విద్యా శాఖ అధికారులు కషి చేయాలన్నారు. పిల్లలు ఎందుకు డ్రాపౌట్ అవుతున్నారో గుర్తించి వారిని బడిలో చేర్పించేలా విద్యా శాఖాదికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాదికారి ఎ. కిరణ్ కుమార్, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్యాలయము, ఓలేరు

టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, ఓలేరు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.26.03.2025 తేది ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు 11-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	100.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు PWS సామానులు సరఫరా చేయుట	100.00
4	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్లీపర్ కం నైట్ వాచర్ పోస్టు-1,	100.00

స్థలం: ఓలేరు (సం/-) **బి మాల్జీ నాయక్** పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ -ఓలేరు

గ్రామపంచాయితీ కార్యాలయము,చినపరిమి

ఆర్.ఓ.సి. నెం. 9/2025, టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, చినపరిమి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది26.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం.నకు పంచాయితీకి SWPC షెడ్‌కు అవసరమైన సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(2) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
6	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
8	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)

స్థలం: చినపరిమి, (సం/-) **జె.వినయబాబు**,పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ -చినపరిమి.

గ్రామపంచాయితీ కార్యాలయము,యడ్లపల్లి.

ఆర్.ఓ.సి. నెం.13 /2025, టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.26.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం.నకు పంచాయితీకి SWPC షెడ్‌కు అవసరమైన సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(7) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
6	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
8	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై డేటా ఎంట్రి ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)

స్థలం: యడ్లపల్లి, (సం/-) **P. నేతాజీ**,పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ -యడ్లపల్లి

క్రికెట్ పోటీల్లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రికెట్ పోటీల్లో మంగళవారంనాడు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్యాలయము,ఐలవరం

ఆర్.సి నం.10/2025 టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, ఐలవరం గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.26-03-2025 న బుధవారం సాయంత్రం 3:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 3::30 గం,లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి PWS సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(5) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
6	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై PWS మోటర్ ఆపరేటర్(1)మనిషి సర్వీసుకొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)

నోటు : గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే చెల్లింపులు జరుగును.

స్థలం: ఐలవరం (సం/-) **ఎం కోటేశ్వరరావు** పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ -ఐలవరం

గ్రామపంచాయితీ కార్యాలయము,దుండిపాలెం

ఆర్.ఓ.సి. నెం. 9/2025, టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, దుండిపాలెంగ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 26.03.2025 తేది మధ్యాహ్నం 04-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 04-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం.నకు పంచాయితీకి SWPC షెడ్‌కు అవసరమైన సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(2) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
6	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)

స్థలం: దుండిపాలెం, (సం/-) **జె.వినయబాబు**,పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ -దుండిపాలెం.

గ్రామపంచాయితీ కార్యాలయము,వలివేరు.

ఆర్.ఓ.సి. నెం.13 /2025, టెండరు ప్రకటన **తేది :15-03-2025**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, వలివేరు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 26.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు PWS సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం.నకు పంచాయితీకి SWPC షెడ్‌కు అవసరమైన సామానులు సరఫరా చేయుట	200.00
6	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(7) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
8	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై PWS మెకానిక్ పోస్టు(1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
9	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై డేటా ఎంట్రి ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)
10	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00 (ఒక్కొక్కపోస్టుకు)

స్థలం: వలివేరు (సం/-) **T.శ్రీహరి**, పంచాయితీ కార్యదర్శి,
తేది: **15-03-2025.** గ్రామ పంచాయితీ - వలివేరు

ఆస్తి వివాదంలో పిన్నిపై దాడి

ప్రజాశక్తి-పంగులూరు

ఆస్తి వివాదం నేపథ్యంలో పినతల్లిపైనే కొడుకు దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని రేణింగవరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. వివరాల్లోకెళ్తే.. రేణింగవరం గ్రామంలోని శీలం లక్ష్మారెడ్డికి కోటేశ్వరమ్మ, కొండమ్మ అనే ఇద్దరు భార్యలు. కోటేశ్వరమ్మకు ఇద్దరు కుమార్తెలు, కొండమ్మకు కుమారుడు ప్రసాద్ రెడ్డి ఉన్నారు. లక్ష్మారెడ్డికి రెండు ఇళ్లు, కొంత పొలం ఉంది. కోటేశ్వరమ్మ లేని సమయంలో ఆమె ఇంటిని మొదటి భార్య కొండమ్మ కొడుకు అయిన ప్రసాద్‌రెడ్డి వేరే వారికి అద్దెకి ఇచ్చాడు. కోటేశ్వరమ్మ వచ్చి ఆ ఇంటిని కాళీ చేయమని అద్దెకు ఉంటున్న వారిని అడిగింది. ఈ నేపథ్యంలో ప్రసాద్ రెడ్డి అతని భార్య అరుణ సోమవారం రాత్రి పది గంటల సమయంలో కోటేశ్వరమ్మను దారుణంగా కొట్టారని, కర్రతో తలపై కొట్టి గొంతు పిసికారని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను ఒక ఆటో డ్రైవర్ అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినట్లు కోటేశ్వరమ్మ కుమార్తె శ్రీ లక్ష్మీ ఫిర్యాదులో పేర్కొంది. ప్రసాద్ రెడ్డి తమ తల్లి కోటేశ్వరమ్మను చంపాలని చూస్తున్నాడని, ఈ ఘటనపై విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రసాద్ రెడ్డి అతని భార్య అరుణ, అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని శ్రీ లక్ష్మీ ఫిర్యాదులో కోరింది.

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-నిజాంపట్నం

బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులు పచ్చుపట్ల గంగరాజు, రేపల్లె నియోజకవర్గ యువజన అధ్యక్షులు కొనికి వెంకట్రావు అన్నారు. మంగళవారం నిజాంపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. బీసీలనే వెన్నెముకగా భావిస్తూ వారి స్వయం సమృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఆదరణ-3 పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన బీసీ కుల వృత్తిదారులు ఆదరణ-3 పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా జాయింట్ సెక్రెటరీ బడుగు శివ రాకేష్, నర్రా సునీల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం ముండ్లమూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దోర్నాల గ్రామానికి చెందిన రంగస్వామి తన ద్విచక్ర వాహనంపై తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామంలో గల బంధువులు ఇంటికి వెళ తుండగా ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో నక్కల వాగుపై నిర్మించిన కల్వర్టు గోడను ఢీకొట్టి కింద పడిపోయాడు. క్షతగాత్రుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు 19 నామినేషన్లు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి మంగళవారం నాటికి 19 మంది నామినేషన్లు పత్రాలు అందజేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి న్యాయవాది గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. 19న నామినేషన్ పరిశీలన, ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 26వ తేదీన ఉదయం 10:30 నుంచి 4:30 వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు.

యర్రం పిచ్చమ్మకు నివాళులర్పిస్తున్న రాఘవ

యర్రం పిచ్చమ్మకి నివాళి

ప్రజాశక్తి-వేటపాలెం

రాజ్యసభ సభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మకి చీరాల నియోజకవర్గం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రాఘవ మంగళవారం నివాళులు అర్పించారు. మంగళవారం కరణం వెంకటేష్‌తో కలిసి వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గవని శ్రీనివాసరావు, చీరాల నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాదు రాఘవ పాల్గొన్నారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లిలో పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని బుధవారం పొగాకు బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్ ప్రారంభిస్తారని వేలం నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ఈ వేలం ప్రారంభమవుతుందని సంద్రపాడు గ్రామానికి చెందిన పొగాకు బేళ్లు 18 ఈ వేలంలో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

F.D.P. No:1082/2022.
O.S.No:148/2021

ముండ్ల నాగేశ్వరరావు మరియు వగైరాలు ...పిటీషనర్లు

వర్సెస్

1.చుండూరి సుబ్బారావు(డైడ్) మరియు ఇతరులు . ..... రెస్పాండెంట్స్

To,
2.చుండూరి అరుణ కుమారి,
భర్త సుబ్బారావు (లేట్)
3.చుండూరి కృష్ణ చైతన్య, తండ్రి సుబ్బారావు(లేట్), ఇరువురిది ఉప్పలపాడు గ్రామం, పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

పిటీషనర్స్ దాఖలు చేసిన పై నెంబర్ దావాలో ఒకటో రెస్పాండెంట్ చనిపోవడం వలన సదరు రిజిస్టర్ తనాఖ బాకీ వసూల్ నిమిత్తం 1వ రెస్పాండెంట్ వారసులైన మిమ్ములను పార్టీగా చేర్పించినారు. పైనెంబర్ ఫైనల్ డిగ్రీపిటిషన్ కేసులో మీకు శ్రీకోర్టువారు ఎన్నిమార్లు నోటీసులు పంపించినాను మీకు చేరనందున మీహాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తే: 04-04-2025ది నకు వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీనఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనగలరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:04-04-2025.
పొదిలి. ఇట్లు
షేక్ షబ్బీర్, MBA, LLB.
పిటీషనర్స్ తరఫు న్యాయవాది,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9440250903.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 44/2024
IN
O.S.No: 280/ 2011

కుర్రా వెంకటరామయ్య .... డి.హెచ్.ఆర్
Vs
మర్రి రాజేశ్వరరావు .... జె.డి.ఆర్

To
మర్రి రాజేశ్వరరావు తండ్రి వెంకటేశ్వర్లు
R/o నాగరాజుపల్లి (గ్రామం),
మార్టూరు (మండలం),బాపట్ల (జిల్లా)

పై నంబరు E.P.ని డి.హెచ్.ఆర్ డిక్రీ బాకీ వసూలు నిమిత్తం దావా చేసి మీకు O.R 21 రూల్ 22 నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టువారుఉత్తర్వుల మేరకు మీరు తేది:16-4-2025న ఉదయం గం.10:30 ని.నుండి సాయంత్రం 5:00 గంటల లోపు హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది లేనిచో E.Pని మీ పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్,అద్దంకి

మహరాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

S.O.P. 1/2025

బిట్వీన్:
1. నాళం సుధీర్,
2. నాళం వీక్షిత్ గుప్త
3. నాళం దామిని

2 & 3 పిటిషనర్ల మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి 1వ పిటిషనరు నాళం సుధీర్, S/o. వెంకటేశ్వర్లు, డోర్ నెం. 4-89/1, నిజాంపట్నం, రేపల్లె సివిల్ జడ్జి కోర్టు **...పిటీషనర్లు**

మరియు

Nill ...రెస్పాండెంటు

పె నెంబరు పిటీషన్ పిటీషనర్లు నిజాంపట్నం కాపురస్తురాలు కొత్తమాసు వెంకటరమ్య, W/o. సుధీర్ ది.5-5-2024న intas-tateగా మరణించనందున ఆమె ముఖ్య వారసులైన పిటీషనర్లు ఆమె తాల్కు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ నెం. A.P-582205-CS ది.30-03-2014 మొత్తము తీసుకొనుటకు వారసత్వపు సర్టిఫికేట్ యిప్పించమని కోరుచూ దాఖలు చేసినందున అందు విషయమై ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలుయున్న యెడల పై కోర్టులో ది.3-4-2025న ఉదయం గం॥ 10.30 లకు హాజరు అయి తెల్పుకొననిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు
వడ్లమూడి ఉదయప్రసాద్,
జి.పోతురాజు
పిటీషనర్లు తరుపు అడ్వకేట్స్, రేపల్లె.
సెల్ నెం. 9963048085

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No.12/2024
o.s No.11/2020

బయ్యపురెడ్డి సురేంద్రబాబు ....D.Hr.
Vs.,
బోడేపూడి రమేష్‌బాబు ....J.Dr.

To, J.Dr.: బోడేపూడి రమేష్ బాబు, 38 **Years, S/o. రామారావు,** హిందు, వ్యాపారం, **R/o.**2వలైన్, మంజునాథ వెంచర్, గాంధీనగర్, దరిశి గ్రామం & మండలం ప్రకాశం జిల్లా.

అను మీకు పైన తెలిపిన **E.P**లో మీరు **J.Dr** అయి ఉన్నారు. ఇందులో **U/o.21, Rule 54 of C.P.C.** నోటీసులును పై కోర్టు వారు అనేక పర్యాయములు పంపియున్ననూ మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **తేది.07-04-2025**న ఉదయం గం.10.30 ని.లకు మీరు గాని, మీ తరుపున వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడనని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 07-04-2025

ఇట్లు: గువ్వల శ్రీనివాసులరెడ్డి
DHr తరపు అడ్వకేట్,
స్థలం: దరిశి దరిశి, ప్రకాశం జిల్లా.
తేది:18-03-2024 సెల్:9346917985

నోటీసు

(సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22)

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 34/2024 in O.S.No. 37/2014
Perla Ramachandra Rao ....D.Hr.
Vs
Beesa Vijay and others ....J.Drs.

To
R2 :- Beesa Vishnu Vardhan
Son of Late Surendra, Aged 37 years,
R3 :- Beesa Veedesa,
Daughter of Late Surendra, Aged 33 years,
Both R2 and R3 are Hindus and Residents of D.No.7&96&1&1, Gandhi Bazaar, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు E.P.లోని, దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.37/2014 నందు 03-09-2014వ తేదీన పాలించిన డిక్రీని మీ పైన పై కోర్టులో, పై నెంబరున E.P.ని D.Hr. దాఖలు చేసినందున డిక్రీని మీ పైన అమలు నెరవేర్చుటమునకు యెందు నిమిత్తము ఉత్తర్వులు ఇవ్వకూడదో మీరు సంజాయిషీ తెలియజేసుకొనుటకు, ఇందు విషయమై మీకు పలుమార్లు సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 01-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు E.P.ని విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

వాయిదా : **01-04-2025**
మార్కాపురం.

B. Suresh Kumar,
Aravapalli Srinivasa Rao,
Advocates for D.Hr., Markapur.
Cell No. : 9248515151

నోటీసు

(సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22)

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 33/2024 in O.S.No. 39/2014
Perla Ramachandra Rao ....D.Hr.
Vs
Beesa Vijay and others ....J.Drs.

To
R2 :- Beesa Vishnu Vardhan
Son of Late Surendra, Aged 37 years,
R3 :- Beesa Veedesa,
Daughter of Late Surendra, Aged 33 years,
Both R2 and R3 are Hindus and Residents of D.No.7-96-1-1, Gandhi Bazaar, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు E.P.లోని, దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.39/2014 నందు 19-01-2016వ తేదీన పాలించిన డిక్రీని మీ పైన పై కోర్టులో, పై నెంబరున E.P.ని D.Hr. దాఖలు చేసినందున డిక్రీని మీ పైన అమలు నెరవేర్చుటమునకు యెందు నిమిత్తము ఉత్తర్వులు ఇవ్వకూడదో మీరు సంజాయిషీ తెలియజేసుకొనుటకు, ఇందు విషయమై మీకు పలుమార్లు సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 01-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు E.P.ని విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

వాయిదా : **01-04-2025**
మార్కాపురం.

B. Suresh Kumar,
Aravapalli Srinivasa Rao,
Advocates for D.Hr., Markapur.
Cell No. : 9248515151

<u>దావా సమను</u>

(C.P.C. Order 5 Rule 1 & 5)

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 450/2022

Kayakakula Venkata Ramaiah .. Plaintiff
Vs
Kassetty Venkata Satyanarayana .... Defendant

To :-
Kassetty Venkata Satyanarayana,
S/o. Venkata Velugonda Swamy, aged about 50 years, Hindu,
Resident of 1st Ward, Poola Subbaiah Colony, Markapur Town and Mandal,
Prakasam District.

పై నెంబరు దావాలోని, వాది దావా పరిహారం నిమిత్తం అనగా వాది వద్ద నీవు 05-07-2019వ తేదీన రూ. 1,00,000/- నగదు తీసుకొని బాకీపడి, వాది పేర ప్రామిసరీ నోటు వ్రాసిఇచ్చి, ప్రామిసరీ నోటు బాకీ చెల్లించనందున, నీ పైన వాది పై కోర్టులో పై నెంబరున దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి నీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 24-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీపరోక్షమందు దావాని విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 24-03-2025
మార్కాపురం

K.Atchi Reddy,
Advocate for Plaintiff,
Markapur.
Cell No. : 9440924920.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
టౌన్ బ్రాంచి-08999, ఒంగోలు-523001

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) **Appendix IV** క్రింద యాక్టు రూల్-8(1) మరియు (2)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **భారతీయ స్టేట్ బ్యాంక్, టౌన్ బ్రాంచి, ఒంగోలు, ప్రకాశం జిల్లా,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) రూల్ 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము **ది.10-01-2025 నాటికి బకాయి రూ.43,37,603/- (అక్షరాల నలభైమూడులక్షల ముప్పైఏడువేల ఆరువందల మూడు రూపాయలు మాత్రమే)** తదుపరి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత: 1) శ్రీమతి మద్దినేని రాజ్యలక్ష్మీ, భర్త: హరనాథ్ బాబు,** డోర్ నెం.7-4-44/9, ఫ్లాట్ నెం.యు1, 4వ అంతస్థు, గుప్తాస్ సింఫని, లాయరుపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, **2) శ్రీ మద్దినేని హరనాథ్ బాబు, తండ్రి: పరంధామయ్య,** డోర్ నెం.7-4-44/9, ఫ్లాట్ నెం.యు1, 4వ అంతస్థు, గుప్తాస్ సింఫని, లాయరుపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, **3) శ్రీ మద్దినేని భరత్ సృజన్, తండ్రి: హరనాథ్ బాబు,** డోర్ నెం.7-4-44/9, ఫ్లాట్ నెం.యు1, 4వ అంతస్థు, గుప్తాస్ సింఫని, లాయరుపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, **Home Loan A/c No: 31068895118 and Top-up A/c No: 43292040472** వీరిని కోరుతూ **ది:10-01-2025** వ తేదీన డిమాండు నోటీసు జారీచేయడమైనది.

డిమాండ్ నోటీసు జారీచేసిన తదుపరి **రూ.52,742/-** లు ఋణగ్రహీత చెల్లించియున్నారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సదరు రూల్ 8 & 9 తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది.13-03-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్థితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **భారతీయ స్టేట్ బ్యాంక్, టౌన్ బ్రాంచి, ఒంగోలు, ప్రకాశం జిల్లా** యొక్క ఋణము మొత్తం **ది:10-01-2025** నాటికి **రూ.43,37,603/- (అక్షరాల నలభైమూడులక్షల ముప్పైఏడువేల ఆరువందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి చెల్లించవలసిన వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీత / తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీతలు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

<u>మొత్తం స్థిరాస్తి వివరము / స్థిరాస్తులు</u>

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఒంగోలు మునిసిపాలిటి, ఒంగోలు టౌను, వార్డు నెం.1, బ్లాక్ నెం.9, టియస్ నెం.443 మరియు ప్లాట్ నెం.9, అప్రూవ్డ్ లే అవుట్ ప్లాన్ నెం.131/60 మరియు సమీప డోర్ నెం.7-4-43, అసెస్‌మెంట్ నెం.1035035665, ఫ్లాట్ నెం.యు1, 4వ అంతస్థు, గుప్తాస్ సింఫని, 1466 చ॥అడుగులు కామన్ ఏరియా మరియు బాల్కానితో కలిపి మరియు మొత్తం విస్తీర్ణం 472 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగము 47.2 చ॥గ॥లు శ్రీమతి మద్దినేని రాజ్యలక్ష్మీ, భర్త: హరనాథ్ బాబు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.2000/2010, తేది:18-02-2010 నకు **<u>హద్దులు:</u>** తూర్పు: మజ్జిగ కృష్ణారెడ్డి గారి ఆస్థి, దక్షిణం: కొండపాతూరి రమాదేవి గారి ఆస్థి, పడమర: కొంత విస్తీర్ణములోని మునిసిపల్ రోడ్డు మరియు కూనపురెడ్డి నరసయ్య గారి కొంత విస్తీర్ణములోని ఆస్థి, ఉత్తరం: బొల్లపల్లి సుబ్బారావు మొదలగు వారి ఆస్థి.

<u>ఫ్లాట్ నెం.యు1 యొక్క హద్దులు:</u> తూర్పు: అపార్ట్‌మెంట్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: అపార్ట్‌మెంట్ యొక్క ఖాళీ స్థలం, పడమర: వరండా, లిఫ్ట్ మరియు మెట్లు, ఉత్తరం: అపార్ట్‌మెంట్ యొక్క ఖాళీ స్థలం.

ప్రదేశం: ఒంగోలు
తేది : 13-03-2025

అధికృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

మాట్లాడుతున్న సత్యనారాయణ

ఉచిత విద్యుత్తుపై జీవో విడుదల చేయాలి

చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి వెంటనే జీవో విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం భట్టిప్రోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికీ ఉచిత విద్యుత్ గురించి మూడుసార్లు ప్రకటించిందన్నారు. కానీ ఇంతవరకు సంబంధిత జీవోను విడుదల చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉచిత విద్యుత్తుకు సంబంధించిన జీవోను విడుదల చేసి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బట్టు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి మండలానికి 151 ఉచిత కుట్టు మిషన్లు మంజూరయ్యాయని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. బీసీ మరియు ఓసీలలో ఈడబ్ల్యూఎస్ మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన మహిళలు ఆయా గ్రామాల సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్‌ల వద్ద 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగి ఎంపిక కాబడిన లబ్ధిదారులకు వీలుకు అనుగుణంగా 45 రోజుల నుంచి 90 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో 75శాతం హాజరు కలిగి ఉండి టైలరింగ్ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత కుట్టు మిషన్లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి

ప్రజాశక్తి-పర్చూరు

సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలోని సమావేశం హాల్లో భారతీయ రిజర్వ్ బ్యాంకు మరియు అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ మేనేజర్లు శ్రీనివాస రావు, ఎస్తేరు రాణి, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వంశీ గౌతమ్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు, రిసోర్స్ పర్సన్స్ జానకిరామ్, రవిశంకర్, ఆవార్డు సంస్థ సెక్రటరీ రమణయ్య, అడ్మిన్ రాజేశ్వరి పాల్గొని ఆర్థికఅక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో లోన్ రీపేమెంట్ గురించి కళాకారులు నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అవార్డు సంస్థ ప్రతినిధులు కె.జాషువా, ఆర్.మదన్, బి.పిటర్, నాగమణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-మద్దిపాడు

అధిక పని భారం, పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సర్వేలు, ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ క్రమంలో సెలవు దినాలు కానీ, పండుగ దినాలు కానీ వినియోగించుకోవడానికి ఏమాత్రం అవకాశం ఉండడం లేదన్నారు. కుటుంబ సభ్యులతో సమయం గడపలేక వివిధ రకాల అనారోగ్యాలకు గురవుతూ తీవ్రమైన పని ఒత్తిడి, భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అధికమైన పని ఒత్తిడి, భారం నుంచి తమకు ఉపశమనం కలిగించాలని వారు ఎంపీడీవో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

సైడ్ కాలువలు, వీధి దీపాలు లేక అవస్థలు

దుర్భరంగా యానాది కాలనీ వాసుల జీవనం

ప్రజాచైతన్య యాత్రలో వెలుగు చూసిన సమస్యలు

ప్రజాశక్తి-మేదరమెట్ల

'సైడ్ కాలువలు, వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం.. కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు వేసినా ఇంత వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. అడిగితే ఏవో కారణాలు చెబుతున్నారు' అని మేదరమెట్లలోని యానాది కాలనీవాసులు సీపీఎం బృందం ఎదుట మొరపెట్టుకున్నారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా మంగళవారం సిపిఎం బృందం మెదరమెట్లలో యానాది కాలనీని సందర్శించింది. ఈ సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు మాట్లాడుతూ కాలనీలో స్తంభాలు వేసే క్రమంలోనే నీటి పైపులు పగిలిపోయాయన్నారు. దీంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఈ సమస్యలన్నింటిపై పంచాయతీలో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు,

అద్దంకిలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

మేదరమెట్లలో మహిళలతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

వై.రవీంద్రబాబు, వైకుంఠం, అన్నపూర్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని ఏడో వార్డు ఎరుకల కాలనీలో సైడు కాలువల్లో మురుగు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో వలన అనారోగ్యం బారిన పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. తాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. గత రెండున్నర ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పవర్ ట్యాంకులు ద్వారా మంచినీటి సరఫరా కోసం సిసి రోడ్లన్నీ తవ్వి వదిలేయడంతో తీవ్ర అసౌకర్యంగా ఉందని వాపోయారు. ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. మంగళవారం సీపీఎం చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర పట్టణంలోని ఎరుకల కాలనీ, గుర్రాల కాలనీ, మొండితోకపాలెం ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు సీపీఎం నేతల దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు.

సీపీఎం నేతల నిరసన

పట్టణంలోని ఏడో వార్డులో ఎరుకుల కాలనీ, గుర్రాల కాలనీ, మొండితోక పాలెం ప్రాంతాలలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అద్దంకి మున్సిపాలిటీ ఆఫీసు వద్ద సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

సమస్యలు వివరిస్తున్న ఐలవరం దళిత కాలనీవాసులు

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

భట్టిప్రోలు: మండలంలోని ఐలవరం దళితవాడలో సిపిఎం బృందం ప్రజాచైతన్య యాత్రలో భాగంగా పర్యటించింది. దళితవాడలో మురికి నీరు పోయేందుకు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని, విద్యార్థులు చదువుకునేందుకు కొత్త బిల్డింగ్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, కమ్యూనిటీ హాలు, అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు నిర్వహించి ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు సమస్యలతో బృందం ఎదుట వాపోయారు. ఉపాధి హామీ పనులు దళిత వాడ ప్రజలకు మొదటగా ప్రాధాన్యత ఇవ్వకుండా దూర ప్రాంతాలకు పంపిస్తూ వంద రోజులు పని చూపించడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ, పి.మనోజ్ కుమార్, ఐలవరం శాఖ కార్యదర్శి బసవయ్య పార్టీ సభ్యులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రపంచ స్కేటింగ్ ఛాంపియన్ అనూప్ కుమార్ యామా

ప్రజాశక్తి-చెరుకుపల్లి

క్రీడలు శారీరక దృఢత్వానికి దోహద పడతాయని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ప్రపంచ స్కేటింగ్ ఛాంపి యన(2015), అర్జున్ అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా అన్నారు. మండల పరిధిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షిక క్రీడోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడోత్సవంలో క్రికెట్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, త్రో బాల్, కిండర్ గార్డెన్ విద్యార్థులకు ప్రత్యేక వినోద క్రీడలు ఏర్పాటు చేసినట్లు యాజమాన్యం తెలిపారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ వందన శర్మ, పరిపాలన అధికారి శివప్రసాద్ జెండాను ఎగురవేసి, పావురాలను విడుదల చేసి క్రీడా ఉత్సవ ప్రారంభాన్ని సూచించారు. క్రీడోత్సవాన్ని పురస్కరించుకుని వాలీబాల్ మరియు క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాస్ఫూర్తికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు

క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనూప్ కుమార్ యామా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు మలుపు అవుతాయని ఇష్టమైన రంగంలో క్రీడలను కూడా విద్యార్థి ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చెరుకుపల్లి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

20న జాబ్‌మేళా

ప్రజాశక్తి-అద్దంకి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20న అద్దంకిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు అమర రాజా, ఐ.ఆర్.ఎస్.టి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి (ఎన్.ఐ.ఐ.టి) కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. టెన్త్ నుంచి పీజీ వరకు చదువుకున్న, 18 నుంచి 30 ఏళ్లలోపు నిరుద్యోగులు బయోడేటా, ధ్రువీకరణ పత్రాలు, పాస్‌ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9542970871 మరియు టోల్ ఫ్రీ నంబర్ 9988853335 లో సంప్రదించాలని సూచించారు.

పూడిక తీయిస్తున్న సర్పంచి

కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామంలో డంపింగ్ యార్డ్ ఎదురుగా పంచాయతీ డ్రైనేజ్ కాలువ గుర్రపు డెక్కలు, గడ్డితో నిండిపోవడంతో మురుగు నిలిచిపోయింది. దీంతో పక్కన ఉన్న పంట పొలాల్లోకి మురుగునీరు పొర్లి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు, సర్పంచ్ దారా రవి కిరణమయ్యి కాలువలో గుర్రపు డెక్కలు, గడ్డిని తొలగించారు. ఈ పనులను మంగళవారం సర్పంచ్ ధారా రవి కిరణ్మై, చెన్నయ్య, ఉప సర్పంచ్ బూరెల రాంప్రసాద్, సెక్రెటరీ కోట శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో ఆర్టీసీ బస్‌స్టాండ్ వెనుక సిసి రోడ్డు సక్రమంగా వేయకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వైసిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ నౌషాద్ అన్నారు. మంగళవారం నాడు ఆయన సిమెంట్ రోడ్డును పరిశీలించి కొలతలు వేశారు. ఆ కొలతల్లో చాలా తేడాలు ఉన్నాయని, ఫిర్యాదు చేస్తానని అన్నారు. పాత సిసి రోడ్డు కన్నా కొత్త సిసి రోడ్డు ఎత్తు 3 ఇంచులు తగ్గిందన్నారు. సిసి రోడ్డు వేసిన మూడు రోజులే వాటర్ క్యూరింగ్ జరిగిందన్నారు. ఆ తర్వాత ఆ రోడ్డుకు వాటర్ క్యూరింగ్ చేయలేదన్నారు. ఇలాంటి నాసిరకం రోడ్డువేసి ప్రజల సొమ్మును దోచెయ్యాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని తప్పనిసరిగా అధికారుల దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకొనిపోయి ఇలాంటి అవినీతి కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నాసిరకంగా నిర్మించిన రోడ్డు

ఎమ్మెల్యేల్లో 45 శాతం నేర చరితులే

ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ సాయిబాబు

ప్రజాశక్తి-బాపట్ల

దేశవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేల్లో 45 శాతం మంది నేర చరితులేనని ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ పి.సి. సాయిబాబు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల అఫిడవిట్‌ల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ ఈ విశ్లేషణ చేసిందన్నారు. నలభైఐదు శాతంగా ఉన్న నేరచరితుల్లో 29 శాతం మంది తీవ్రమైన నేరారోపణలను ఎదుర్కొంటున్న వారు ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 79 శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారన్నారు. 69 శాతం ఎమ్మెల్యేలతో కేరళ, తెలంగాణా రాష్ట్రాలు రెండవ స్థానంలో, తర్వాత 65 శాతం మంది ఎమ్మెల్యేలతో బీహార్ మూడో స్థానంలో ఉందన్నారు.

రూ.9 వేల పింఛను అమలు చేయాలని

ఇపిఎఫ్ కార్యాలయం వద్ద పికిటింగ్

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

ఇపిఎఫ్ పెన్షనుదారులకు రూ.9,000 కనీస పెన్షనుగా అమలు చేయాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇపిఎఫ్ కార్యాలయం వద్ద మంగళవారం పికిటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు జి.శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎవి.పుల్లారావు మాట్లాడుతూ ప్రజలు చెల్లించిన పన్నులతో లక్షలాది రూపాయలు పెన్షన్ రూపంలో పొందుతున్న పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు 40 ఏళ్ల పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేసిన ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.9,000 అమలు చేయడంలో మానవీయతను మరచిపోతున్నారని విమర్శించారు. రాజ్యాంగ పరంగా పెన్షన్ పొందేందుకు ఎలాంటి హక్కు లేని రాజకీయ నాయకులు లక్షలాది రూపాయలు పెన్షను రూపంలో పొందుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన పెన్షను హక్కును అమలు చేయడంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత ఆందోళనకరంగా ఉందన్నారు. పెన్షను సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యమని పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు బివి.రావు మాట్లాడుతూ 30 నుంచి 40 ఏళ్ల సర్వీస్ చేసినా ఉద్యోగులు కనీసం రూ.4000 పెన్షను కూడా నోచుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఇపిఎఫ్ ఖాతాదారులు చెల్లించిన 12 శాతం పెన్షన్ సొమ్మునుంచే కనీస పెన్షన్ రూ 9000 అమలు చేయడంతో పాటు డిఎ ఇవ్వాలన్నారు.

పికిటింగ్ నిర్వహిస్తున్న ఇపిఎఫ్ పింఛనుదారులు

పెన్షనర్లకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహకార బ్యాంకు యూనియన్ నాయకుడు పివి. సుబ్బయ్య మాట్లాడుతూ సహకార రంగంలో పనిచేసిన ఉద్యోగులకు కేవలం రూ.1000 నుంచి రూ 2000 మాత్రమే పెన్షన్ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేవరేజెస్ కార్పొరేషన్ ఎంప్లాయాస్ యూనియన్ నాయకుడు పి.రామారావు మాట్లాడుతూ 1986లో ఏర్పాటైన తమ శాఖలో సుమారు 250 మంది ఉద్యోగ విరమణ చేసినట్లు తెలిపారు. వారికి పెన్షను కేలవం రూ.3000 మాత్రమే వస్తుందని తెలిపారు. రూ.3, 000తో జీవితం ఎలా గడపాలో పాలకులే చెప్పాలని డిమాండ్ చేశారు. పాల కేంద్ర సహకార ఉద్యోగుల సంఘ నాయకులు జి.నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇపిఎఫ్ పెర్షనర్ల పట్ల నిరంకుశంగా వ్యవహరి స్తుందని ఆరోపించారు, పెన్షనర్ల ప్రమేయం లేకుండానే పెన్షను సొమ్మును షేర్ మార్కెట్లో ప్రభుత్వం పెట్టుబడి పెడుతున్నట్లు విమర్శిం చారు. పెన్షనర్లు మౌనం వహిస్తే పెన్షనర్లకు చెందాల్సిన రూ.16లక్షల కోట్ల పెన్షనర్ల సొమ్ము కార్పొరేట్లకు కట్టపెట్టే ప్రమాదం ఉందన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమస్ఫూర్తితో పెన్షనర్లందరూ ఐక్యంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు జి.శేషయ్య, సిహెచ్.రాంబాబు మాట్లాడుతూ ఇపిఎస్ -95 పెన్షనర్లకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో రాయితీలు కల్పించాలన్నారు. సామాజిక పెన్షన్ రూ.4,000 అనుమతించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇపిఎఫ్ అసిస్టెంట్ కమీషనర్ సతీష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ సమ్మయ్యకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. పికెటింగ్లో యూనియన్ గౌరవ సలహాల దారుడు పి.పేరయ్య ఉపాధ్యక్షులు టివిఆర్.సుబ్బారావు, వి.గురవారెడ్డి, కె.సుబ్బారావు, డి.శ్రీనివాసులు, ట్రెజరీ అధ్యక్షుడు బి. మోహనరావు, ఉపాధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వరరావు, చుంచు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎస్వి.శ్రీనివాస రావు, కోశాధికారి డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా 'శక్తి' యాప్ : ఎస్పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

శక్తి మొబైల్ యాప్ మహిళలకు అండగా ఉంటుందని ఎస్పి తుషార్ డూడి తెలిపారు. శక్తి బందాలు రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇతర ముఖ్యమైన కూడళ్ల ప్రదేశాలల్లో పర్యటించి మహిళలకు శక్తి మొబైల్ యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో పోలీసులు రక్షణగా ఉన్నట్లేనని తెలిపారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బందాలు ఆపదలో ఉన్న వారి వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. శక్తి మొబైల్ యాప్ ద్వారా నైట్ షెల్టర్ల వివరాలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసుస్టేషన్ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు.

శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్న బృందాలు

మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో శక్తి యాప్లోని సేఫ్ ట్రావెల్ను ఆన్ చేసుకొంటే వారు సురక్షితంగా తమ గమ్య స్థానాకి చేరుకొనే వరకూ పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బందాలు అక్కడకు వెళ్లి వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బందాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి బందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తామని ఎస్పి తెలిపారు.

కనిగిరిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- రామతీర్థం తాగునీటి పథకానికి నిధులు కేటాయించాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి లేఖ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కనిగిరి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కనిగిరి పట్టణ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంగళవారం కొండారెడ్డి లేఖ రాశారు. కనిగిరి పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2019 లో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.136 కోట్ల అంచనాతో మంచినీటి పథకం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. కనిగిరి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్గా మార్చి రామతీర్థం నుంచి పైపులైన్ ద్వారా నింపిఓ ఫిల్టర్ బెడ్, మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి పైపులైన్ల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేలా పథకం రూపకల్పన చేసినట్లుపేర్కొన్నారు. 2019 ఫిబ్రవరి 22 అప్పటి టిడిపి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కేవలం 10 శాతం పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు నిలిచి

పోయినట్లు తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ పథకంగురించి పట్టించుకోలేదని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఈ స్కీము పూర్తిచేసి ఇంటింటికి కొళాయిల ద్వారా మంచినీరు అందిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారం చేపట్టి 9 తొమ్మిది నెలలైనా ఈ పథకం ఊసెత్తకపోవడం విచారకరమన్నారు. కనిగిరి గతంలో మేజర్ పంచాయితీగా, నగర పంచాయతీగా, ప్రస్తుతం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయినట్లు తెలిపారు. జిల్లాల పునర్విభజనలో కనిగిరి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారినట్లు తెలిపారు. గత దశాబ్ధకాలంలో పట్టణ జనాభా వేగంగా పెరుగు తుందన్నారు. ప్రస్తుతం కనిగిరిలో 15వేల కుటుంబాలు, 60వేల జనాభా నివశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా, వైద్య సంస్థలు ఉన్నట్లు తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే నీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా వున్నందున ప్రజల దాహార్తితో పాటు ఇతర అవసరాలకు వినియోగించుకొనే పరిస్థితి లేదన్నారు. .ప్రజలు నీటిని కొనుగోలు చేసి వినియోగించుకోవాల్సి వస్తుందన్నారు. మేజర్ పంచాయితీగా వున్నప్పుడు పాలేటి నుంచి పైపులైన్ ద్వారా పట్టణంలో కొంత భాగానికి నీటి సరఫరా జరిగేదని తెలిపారు. దర్శి నుంచి ఎన్ఎపి స్కీమ్ ద్వారా కొన్నిరోజులు నీటిని సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ స్కీమ్లు పనిచేయనందున సమస్య జటిలంగా మారిందన్నారు. రామతీర్థ నుంచి కొంత నీటిని తీసుకొచ్చి ఫిల్టర్ చేసి ట్యాంకర్ల ద్వారా అరకొరగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రామతీర్థం నీటి పథకానికి నిధులు కేటాయించి సకాలంలో ప్రాజెక్టును పూర్తిగా చేయడం ఒక్కటే నీటి సమస్యకు పరిష్కారమార్గమని తెలిపారు.

విద్యుల్లతను సన్మానిస్తున్న అధ్యాపకులు

విద్యుల్లతకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జువాలజీ లెక్చరర్ విఎస్.విద్యుల్లతను కళాశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. 2020 నుంచి డిప్యూటేషన్పై ఇక్కడ పనిచేస్తున్న ఆమె ప్రస్తుతం యర్రగొండపాలెం మోడల్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నారు. సుదీర్ఘకాలం ఇక్కడ పనిచేసి ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో విద్యుల్లతను ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమంలో, యామిని అమ్మాజీ, డోలా అనంతలక్ష్మి, చెన్నమనేని వెంకటేశ్వర్లు, వి. శ్రీలక్ష్మి, డాక్టర్ ఎవి. రాజ్యలక్ష్మి, డాక్టర్ పి. ఇందిర, మన్నె శ్రీనివాసులు, డాక్టర్ ఎం. మంజుల భారతి, జె.యాన్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వేసవి నేపథ్యంలో నెల 15 నుంచి పాఠశాలలు ఒంటి పూట నిర్వహించాల్సి ఉండగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్.వినోద్ తెలిపారు. దీంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ఎ. కిరణ్ కుమార్కు విజ్ఞప్తి చేశారు. నిబంధనల ప్రకారం అన్ని పాఠశాలలో ఒంటి పూట నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినోద్ కోరారు.

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దీర్ఘకాలికంగా విద్యుత్ మీటర్ రీడర్స్గా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎఐయుటిసి నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలు రూరల్ పరిధిలోని విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ భవనం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ప్రవేశపెడుతున్న తరుణంలో విద్యుత్ మీటర్ రీడర్లకు జిల్లాలో నూతనంగా ఏర్పడుతున్న విద్యుత్ సంస్థలలో వారి విద్యార్హతలను బట్టి రీడర్స్ గా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ రీడర్స్ సమస్యలపై కూటమి ప్రభుత్వం సరైన స్పష్టత ఇవ్వటం లేదన్నారు. ఒ వైపు రీడర్స్ ఉపాధిని దెబ్బతీయమని చెబుతూనే మరో వైపు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఆరోపించారు. అనంతరం విద్యుత్ ఎస్సి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి సిద్ధయ్య, నాగార్జునరెడ్డి, శ్రీహరి,విజయ్, దత్తు , కొండలు పాల్గొన్నారు.

అత్యాచార యత్నం, దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి

• బాధితురాలుపై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలి • అక్రమ కేసులు బనాయించిన ఎస్ఐని సస్పెండ్ చేయాలి • ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని చీర్లదిన్నె గ్రామానికి చెందిన పేరూరి జాలమ్మపై అక్రమంగా నమోదు చేసిన కేసులను రద్దు చేయడంతో పాటు ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడటంతోపాటు ఆమెతోపాటు ఆమె కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన కొప్పర్తి ఓబులురెడ్డి, అతని భార్యపై కఠిన చర్యలు చేపట్టాలని ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్కె బషీర, లక్ష్మీ ప్రసన్న, సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర డిమాండ్ చేశారు. బాధితురాలు జాలమ్మకు న్యాయం చేయాలని కోరుతూ డీఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్‌ను వారు మంగళవారం కలిశారు. బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. బాధితురాలికి మద్దతుగా వెళ్లిన ప్రజా సంఘాల నాయకుల పట్ల డిఎస్పి దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. ఏడాది క్రితం

న్యాయం కోసం పోరాడుతున్న బాధితురాలు జాలమ్మ

జాలమ్మపై అదే గ్రామానికి చెందిన కొప్పర్తి ఓబులురెడ్డి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని, జాలమ్మ తప్పించుకొని ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో జరిగిన విషయం చెబుతున్న తరుణంలో ఓబులురెడ్డి అతని భార్య కలిసి బాధితురాలు జాలమ్మ, ఆమె కుమారుడు మల్లికార్జునపై దాడి చేసి గాయపర్చారని అన్నారు. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సింది పోయి అప్పటి ఎస్ఐ త్యాగరాజు అక్రమ కేసు బాధితులపై నమోదు చేశారని పేర్కొన్నారు. విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లామని, డీఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లేందుకు వెళ్లగా ప్రజా సంఘాల నాయకుల పట్ల చులకన భావంగా మాట్లాడటం సరికాదన్నారు. జాలమ్మపై అక్రమ కేసులు రద్దు చేయడంతో పాటు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు పెట్టిన ఎస్ఐ త్యాగరాజును సస్పెండ్ చేయాలని కోరారు. అన్యాయం జరిగిన చోట బాధితులకు న్యాయం చేసేందుకు ప్రజాసంఘాలు మద్దతుగా పోరాటాలు చేయడం జరుగుతుందని అధికారులు గ్రహించాలని సూచించారు. బాధితురాలికి న్యాయం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కల సాకారం

సిఎం చంద్రబాబు హామీ

ప్రజాశక్తి-దర్శి

ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణానికి సిఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. అసెంబ్లీ లాబీలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. దొనకొండ ప్రాంతంలో సోలార్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దర్శిలో చేపట్టిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సంబంధించిన నిధుల మంజూరుకు సిద్ధమని కేంద్రం నుండి నిధులు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. నిర్మాణంలో ఉన్న అన్న

సిఎం చంద్రబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

క్యాంటీన్‌ను త్వరితగతిన పూర్తి చేసి అక్కడి ప్రజలకు అన్న క్యాంటీన్ అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దొనకొండ, వెంకటాచలంపల్లి రెండు లైన్ల రోడ్ల విస్తరణకు అవసరమైన రూ.50కోట్ల నిధులను మంజూరు చేసి, దర్శి అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం స్థిరస్థాయిగా నిలవాలని కోరినట్లు వివరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన

ప్రజాశక్తి - దొనకొండ

మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి తిరునాళ్ల వేడుకల సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు మంగళవారం నిర్వహించారు. పోటీలు హెూరాహెూరీన సాగాయి. విచ్చేసిన ప్రజల కేరింతలు, ఈలల మధ్య పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఎడ్లజతల యజమానులు ఎండను సైతం లెక్కచేయక గెలుపు కోసం ఎడ్లను పరుగులు పెట్టిం చారు. ఈ పోటీల్లో వివిద ప్రాంతాల నుండి ఐదు ఎడ్ల జతలు పాల్గొన్నాయి. వాటిలో బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి వీరాస్వామి చౌదరి ఎడ్లజత 3759 అడుగులు బండను లాగి మొదటి స్థానం కైవసం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా గోసు పాడు మండలం జిల్లెల్ల గ్రామంకు చెందిన జి నాగిరెడ్డి ఎడ్లజత 3751 అడుగులు దూరం లాగి రెండవ స్థానంలో, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం వీరాయపాలెం గ్రామంకు చెందిన షేక్ నజీర్‌బాష ఎడ్లజత 3500 అడుగుల దూరం లాగి 3వ స్థానంలో,

గెలుపుకోసం ఎడ్లను పరుగులు పెట్టిస్తున్న యజమానులు

నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరాయి గ్రామంకు చెందిన సయ్యద్ కలాంబాష ఎడ్లజత 3250 అడుగుల దూరం లాగి 4వ స్థానంలో నిలిచాయి. విజేతలైన ఎడ్లజతల యజమానులకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.10 నగదును నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రజలకు నిర్వాహకులు మధ్యాహ్నం నుండి భారీ అన్నదానం నిర్వహించారు.

డాక్టర్ గౌస్‌కు ఉత్తమ సామాజిక సేవా అవార్డు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికయ్యారు. ఇండియా ఐకాన్ అవార్డు 2025 ఎంపిక కోసం వరల్డ్ టాలెంట్ నెట్వర్క్ సంస్థ నిర్వహించిన సర్వేలో సమాజ సేవా దృక్పథం కలిగి సామాజిక సేవ చేస్తున్న

డాక్టర్ షేక్ గౌస్

మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆ సంస్థ గౌస్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆ మేరకు వరల్డ్ టాలెంట్ నెట్వర్క్ సౌత్ ఆసియా గ్లోబల్ డైరెక్టర్ హెరాల్డ్ డి జాన్ నుంచి వాట్సాప్ ద్వారా గౌస్‌కు సమాచారం అందించారు. ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికైన డాక్టర్ షేక్ గౌస్‌కు మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న సిడిపిఓ భారతి

అంగన్‌వాడీ కేంద్రాలు ఒంటి పూట నిర్వహణ

ప్రజాశక్తి-దర్శి

నేటి నుండి అంగన్‌వాడి కేంద్రాలు ఉదయం 8నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే తీసి ఉంచాలని సిడిపిఓ సిహెచ్ భారత్ అన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్లతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక పూటనే అంగన్‌వాడి కేంద్రాలు పని చేయాలన్నారు. కార్యకర్తలు, ఆయాలు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు తెరిచి ఉండాలన్నారు. చిన్నారులకు ఫీడింగు, గర్భవతులు, బాలింతలకు ఎప్పటికప్పుడు యాప్‌ల ద్వారా తెలియపర్చాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ జైనులాబ్దిన్

వ్యక్తిగత పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - పొదిలి

రైతులు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎస్కె జైనులాబ్దిన్ సూచించారు. మండలంలోని మాదాలవారి పాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పెండింగ్ ఉంటే రైతు సేవా కేంద్రానికి వెళ్లి తీసుకోవలని అన్నారు. 50శాతం రాయితీతో వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు డాక్యుమెంట్లు తీసుకొని విఎఎ దగ్గర దరఖాస్తు చేసుకోవలని అన్నారు. కందుల మద్దతు ధర బయట రూర.6500 ఉంటే కొనుగోలు కేంద్రాల్లో రూ.7550కి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు మాదాలవారిపాలెం నందు కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు అక్కడ అమ్ముకోవచ్చని తెలిపారు.

ఎస్‌పికి డ్రోన్ కెమేరా అందజేస్తున్న వెంకటేశ్వర్లు

ఎస్‌పికి డ్రోన్ కెమెరా బహూకరణ

ప్రజాశక్తి - కురిచేడు

మండలంలోని ఆవులమంద గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటేశ్వర్లు రూ.2లక్షల విలువైన డ్రోన్ కెమేరాను ఎస్‌పి ఎఆర్ దామోదర్‌కి మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో సేవా స్ఫూర్తితో పోలీసు శాఖకు డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని కొనియాడారు. ఈ డ్రోన్ త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హసేన్‌కి అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పడమర గంగవరం మాజీ సర్పంచ్ దాసరి ఏడుకొండలు, బోనపల్లి మాజీ సర్పంచ్ వి వెంకటేశ్వర్లు, మాజీ డీలర్ గొట్టిపాటి రామయ్య, కొలిశెట్టి కాశీ పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మీటర్ రీడర్లు

మీటర్ రీడర్ల సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-దర్శి

మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారం కొరకు ఏప్రిల్ 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ కార్యదర్శి మాడపాకుల రమేష్‌బాబు కోరారు. నగర పంచాయతీ అద్దంకి రోడ్డులో విద్యుత్ ఇఇ కార్యాలయం ఆవరణలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాచపూడి కరుణానిధి అధ్యక్షతన మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మీటర్ రీడర్స్ తమ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ ప్రవేశపెట్టిన తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగులకు విద్యుత్తు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఏప్రిల్ 4న విజయవాడలో జరిగే ధర్నను జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు మాట్లాడుతూ మీటర్ రీడర్స్‌కు న్యాయం చెయ్యని పక్షంలో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు. అనంతరం ఎఇకి వినతిపత్రం సమర్పించారు. ఎఇ మాట్లాడుతూ మీటర్ రీడర్స్ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగే విదంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. దర్శి డివిజన్ మీటర్ రీడర్స్ కార్యదర్శి పసుపుల దత్తాత్రేయ మాట్లాడుతూ తమ సమస్యలు అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జిల్లా నాయకులు సింగరకొండ శ్రీను, వి మస్తాన్‌వలి, ఫోర్ వీలర్ అసోసియేషన్ నాయకులు మస్తాన్, సురేష్, నరేష్, బాలకృష్ణ, వెంకటనరసయ్య పాల్గొన్నారు.

తిరునాళ్లలో అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

అన్నదానం ఏర్పాట్ల దృశ్యం

మండలంలోని చలివేంద్ర కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, ఎస్ వెంకటరెడ్డి, సత్యనారాయణ ఆధ్వర్యంలో హెూమం, పూజ, అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చింతామణి నాటకం ప్రదర్శించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పురుగుమందుల వినియోగంలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-బాపట్ల

పంట పొలాల్లో పైరును ఆశించే చీడపీడల నివారణకు పురుగుమందుల వినియోగంపై రైతులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి.ప్రసన్న రాణి రైతులకు సూచించారు. మంగళవారం బాపట్ల వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో పురుగుమందుల బారిన పడకుండా ప్రత్యేక వస్త్రాలు ధరించాలన్నారు. రైతులకు వ్యక్తిగత రక్షణ వస్త్రాలను ఒక కిట్టుగా రూపొందించి అందజేశారు. పురుగుమందుల పిచికారీ యంత్రం వాడే విధానంపై రైతులకు శిక్షణను ఇచ్చారు. బాపట్ల మండలం మర్రిపూడి, పొన్నూరు మండలం ఇటికంపాడు గ్రామాలకు చెందిన 35 మంది రైతులు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విశ్లేషణ విభాగ అధిపతి పి.ప్రసన్న కుమారి, షేక్ అబ్దుల్ సలాం, కిరణ్ కుమార్, కె.సుశీల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డి.సురేష్‌బాబు అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఈ ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. రాత్రి వేళల్లో మహిళలకు వాలంటీర్ ద్వారా గత రెండు నెలలు నుంచి విద్య నేర్పిస్తున్నారని తెలిపారు. విద్య నేర్చుకున్న మహిళలకు 23న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. వెలుగు సిసిలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పరీక్షకు ఇన్విజిలేటర్లుగా వ్యవహరించనున్నారు. ఈ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ కే జ్యోతి, ఎంఈఓ డి వెంకారెడ్డి, వెలుగు ఏపీఎం టి బాబురావు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెట్రోలు పోసి ఇద్దరిని కాల్చి చంపిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు మార్కాపురం డిఎస్‌పి నాగరాజు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పెద్దదోర్నాల మండలంలోని తూర్పు బొమ్మలాపురం గ్రామంలో దూదేకుల ఖాసింవలికి వారి ఇంటి పక్కన నివాసం ఉండే దూదేకుల సైదాబీ కుటుంబీకుల మధ్య ఒకటిన్నర సెంటు గ్రామ కంఠం స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. సైదాబీ కుటుంబీకులను చంపేస్తే ఆ స్థలం దూదేకుల ఖాసింవలికి వస్తుందని సైదాబీని, ఆమె పెద్ద కుమారుడు దూదేకుల నాగూర్‌వలిని పెట్రోల్ పోసి ఈ నెల 7వ తేదీన చంపారు. ఆ కేసులో దూదేకుల నూర్జహాన్‌బీ ఫిర్యాదు మేరకు దూదేకుల ఖాసింవలి, చిన్న హుస్సేన్, శాలిబా, మీరన్‌బి, సిద్దయ్య, ముత్తుజాబి, బాబావలి, నూర్జహాన్‌లను ముద్దాయిలుగా తేల్చారు. ఈ నెల 17వ తేదీన చిన్నదోర్నాల క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన నిందితుడు దూదేకుల ఖాసింవలిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. స్థల వివాదంలో ఈ నెల 7వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో దూదేకుల నూర్జహాన్‌బీ, నాగూర్ వలిలు ఇంటి బయట నిద్రపోతుండగా పెట్రోల్ పోసి తగలబెట్టి పారిపోయినట్లు, అనంతరం దూదేకుల నూర్జహాన్‌బి మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇచ్చిన స్టేట్‌మెంట్ మేరకు పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని మార్కాపురం కోర్టులకు తీసుకెళ్గా రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావు, ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు

విద్యుత్ మీటర్ రీడర్ల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల ఉద్యోగ భద్రత, నెల వారీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీటర్ రీడర్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థనే నమ్ముకొని సుమారు 20 నుంచి 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్, స్మార్ట్ మీటర్స్ వస్తున్న తరుణంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడకుండా విద్యుత్ సంస్థలోని ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు చేశామన్నారు. ఆ సందర్భంగా మీటర్ రీడర్స్‌కు ఇచ్చిన హామీలు అమలులోకి రాకపోవడంతో తమ బతుకులు అంధకారంలోకి వెళ్లనున్నాయని మీటర్ రీడర్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు షేక్ ఖాసిం, మీటర్ రీడర్స్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు బొప్పరాజు నారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి సతీష్‌కుమార్ మీటర్ రీడర్స్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

సిఎం చంద్రబాబు నాయుడుకు ఢిల్లీలో ఘన స్వాగతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఢిల్లీ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో సిఎం చంద్రబాబు నాయుడుకు రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎంపీ మాగుంట

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం మిట్టపాలెం హెచ్‌పి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అవ్వారి పిచ్చమ్మ, ముప్పరాజు వీరయ్యలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిచ్చమ్మ టీచర్ సేవలను, అంకితభావాన్ని కొనియాడారు. ముప్పరాజు వీరయ్య సహకారంతో ఆ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దారని, ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ బాధ్యులు గుమ్మళ్ల సురేష్, మాలకొండయ్య, మల్లికార్జున, చంద్రశేఖర్, ఇతర ఉపాధ్యాయ సంఘ నాయకులు, మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కొల్లూరు

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఆలూరు సుందరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం గ్రేస్ ఫౌండేషన్ బృందం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలం రాజు సహకారంతో రూ.5 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

పర్యావరణ పద్ధతులతో అధిక లాభాలు

వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పంగులూరు

రైతులు పర్యావరణ అనుకూల పద్ధతులు అనుసరించి, పంటలు పండించి మంచి దిగుబడులు సాధించాలని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని కల్లంవారిపాలెం, బూదవాడ గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం, పర్యావరణ అనుకూలమైన పద్ధతులు, సాంకేతిక హక్కులను సాంకేతికతలను ఉపయోగించి, ఆహార ఉత్పత్తిని పెంచాలని, రైతులకు నష్టం లేకుండా లాభాలను అందించడం మరియు వ్యవసాయ పర్యావరణానికి హాని కలగకుండా చూడటం అవసరమని శ్రీనివాసరావు అన్నారు. భూసారాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పచ్చిరొట్ట పైరులు సాగు చేసి భూమిలో కలియ దున్నటం వలన కార్బన్ శాతం పెరుగుతుందని, మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతుల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, దీనివలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు పొందటానికి అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది అలెగ్జాండర్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసులు

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

అద్దంకి: కూరగాయల రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి ఎస్.దీప్తి అన్నారు. మండలంలోని కొంగపాడు, మణికేశ్వరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు సాగు చేస్తున్నరైతులకు సబ్సీ కూలర్లు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. 25 కేజీల కెపాసిటీ గల యూనిట్‌కు పూర్తి ఖరీదు రూ.21 వేలు కాగా 50 శాతం రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 50 కేజీ కెపాసిటీ, 100 కేజీల కెపాసిటీ గల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ 22వ తేదీన ఈ పంట తుది జాబితా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా, గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండల కేంద్రమైన పుల్లలచెరువులో మంగళవారం సర్పంచ్ ఓబులేసు అధ్యక్షతన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నిర్మాలాదేవి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ.7.77 లక్షల బడ్జెట్ వచ్చిందన్నారు. బ్యాటరీ స్ప్రేయర్ల కోసం రూ.10 వేలు, తైవాన్ స్ప్రేయర్ల కోసం రూ.లక్షా 36 వేలు, ట్రాక్టర్ యాంత్రాల కోసం రూ.4 లక్షల 43 వేల 200, రోటావేటర్ కోసం రూ.46 వేలు విడుదలయ్యాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది పేరయ్య, యోగిలక్ష్మి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండలంలోని కటకానిపల్లి, రామచంద్ర కోట గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన పొగాకు, జామ, మిరప పంటలను సందర్శించారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ఈ పంట నమోదు పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఎ శ్వేత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పొగాకును పరిశీలిస్తున్న అధికారులు

పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-కొండపి

గ్రేడింగ్ చేసే సమయంలో పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూసి బేళ్ళ కట్టాలని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు చేశారు. రామాయపాలెం, చౌటపాలెం, దాసిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 253 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 227 బేళ్ళ కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 26 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ఠ ధర కేజీ రూ.280, కనిష్ఠ ధర కేజీ రూ.260, సరాసరి ధర కేజీ రూ.273.94. వేలంలో 11 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు

ఉద్యోగ భద్రత కల్పించాలి

సమావేశంలో పాల్గొన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కె. సుమన్, రాష్ట్ర కార్యదర్శి ఈదులముడి మధుబాబు కోరారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పరాజు చిన రాయుడు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సొసైటీలుగా ఉన్న మెప్మా, సెర్ప్‌లో పనిచేసే ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కీలకమైన ప్రభుత్వ శాఖల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత లేని కారణంగా వారు అనేక ఇక్కట్లకు గురవుతున్నట్లు తెలిపారు. అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆప్కాస్ రద్దు పై చేసిన ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఆప్కాస్ రద్దు పై ఏర్పడిన అనిశ్చితిని తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాఘవరావు, రాయుడు, నాగమల్లేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఇంజినీరింగ్ అసిస్టెంట్ల వినతి

కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

న్యాయబద్ధమైన తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సంఘం కోరింది. ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంఘ నాయకులు కలెక్టర్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి కలెక్టర్‌కు అందజేసి వాటిని వివరించారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల చేత నాలుగు విభాగాలకు సంబంధించిన పనులు చేయిస్తున్నారన్నారు. అయినప్పటికీ తమకు తగిన ప్రమోషన్ ఛానెల్ లేదని వాపోయారు. తమతో పాటు నియమితులైన తోటి సచివాలయం ఉద్యోగులు చాలా మంది పదోన్నతిపై వెళ తున్నట్లు తెలిపారు. తాము కనీసం ప్రమోషన్ ఛానెల్ కూడా లేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో అన్ని అభివద్ది పనులతో పాటు వివిధ సర్వేలు చేయడంలో ఇంజినీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. ఒకే సారి నాలుగు విభాగాల పనులు చేయాల్సి రావడంతో తీవ్ర ఒత్తిడితో సతమతం అవుతున్నట్లు తెలిపారు. ఇంజినీర్లు సూచించిన పలు అంశాలు, సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎవి.శివ సూర్య తేజ, జిల్లా నాయకులు రామాంజనేయులు, వెంకట రమేష్, రాజేష్, పలువురు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

'కెమిస్ట్రీ'లో అపారమైన అవకాశాలు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో కెమిస్ట్రీపై పట్టున్నవారికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్, కెమిస్ట్రీ డిపార్టుమెంట్ హెడ్ ప్రొఫెసర్ బి.హరిబాబు తెలిపారు. యూనివర్సిటీలోని సమావేశపు హాలులో ఎకెయు కెమిస్ట్రీ డిపార్టెంట్ ఆధ్వర్యంలో 'కెరీర్ అపర్చునిటీస్ ఫర్ ఆర్గానిక్ కెమిస్ట్స్ ఇన్ ఫార్మా' అనే అంశంపై మంగళవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ప్రొఫెసర్ హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథి ఉపన్యాసకుడు స్ప్రిఫ్ట్ ఫార్మా వైస్ ఛైర్మన్ డాక్టర్ వరాల రవి మాట్లాడుతూ ఫార్మా రంగం ఎంతగానో విస్తరిస్తుం దన్నారు. ఫార్మా రంగానికి కెమిస్ట్రీ విభాగం అనుబంధ రంగంగా ఉంటుందన్నారు. కెమిస్ట్రీ విభాగంలో మంచి ప్రావీణ్యం కలిగిన విద్యార్థులకు ఫార్మా రంగంలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మందుల తయారీ విభాగంలో కెమిస్ట్రీ విద్యార్థులకు అత్యుత్తమ అవకాశాలు లభిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ రావు, కెమిస్ట్రీ సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈతముక్కల, జాస్మిన్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పలువురు స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రావిడెంట్ ఫండ్ విడుదల చేయాలని..

హమాలీల ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న హమాలీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

హమాలీల ప్రావిడెంట్ ఫండ్‌ను తక్షణం విడుదల చేయాలని, ఇపిఎఫ్ పెన్షను మంజూరులో అలసత్వం విడనాడాలని, సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సమ్మె తప్పదని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల యూనియన్ (సిఐటియు) హెచ్చరించింది. జిల్లా మేనేజర్ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో హమాలీల సమస్యలపై మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిందె ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ పౌర సరఫరాల సంస్థలో హమాలీలుగా సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారు, ప్రమాదవశాత్తు మరణించిన వారు, పని మానేసిన వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు చెల్లించడంలో యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. నాలుగు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు హమాలీలుగా పనిచేస్తూ డ్యూటీలో ఉండి అనారోగ్య కారణాలతో, ఆకస్మికంగా మరణించిన 9 కుటుంబాల వారికి చెల్లించాల్సిన పిఎఫ్, ఫ్యామిలీ పెన్షన్ మంజూరు విషయంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఫలితంగా హమాలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని పేర్కొన్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగ విరమణ చేసిన 20 మంది కార్మికుల పిఎఫ్ క్లైములు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. ఫలితంగా వద్ధాప్యంలో దాచుకున్న పిఎఫ్ డబ్బులు రాక, ఇపిఎఫ్ పెన్షన్ రాక, అనారోగ్యంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై అధికారులను అనేక సార్లు సంప్రదించినా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2024 జనవరి 1 నుంచి పెంచిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే డిఎం కార్యాలయం, స్టాక్ పాయింట్లు వద్ద నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. వేసవికాలంలో స్టాక్ పాయింట్ వద్ద హమాలీలకు వసతి, తాగునీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి భత్తుల గోపాలరావు మాట్లాడుతూ స్టేజి టు వాహనాలకు క్లీనర్లు లేకుండా నడుపుత న్నందు వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రతి వాహనానికి క్లీనర్ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పనిలో చేరినవారికి సిపిఎఫ్ నంబర్లు,పిఎఫ్ నంబరుల్ల కేటాయించినందున వారు సౌకర్యాలు కోల్పోతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా మేనేజర్ జీ వరలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ ఎస్.ఉషారాణికి వినతి పత్రం అందించారు. ఈ నెలాఖరులోపు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. హమాలీల ధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.రాము, జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సురేష్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పాయింట్లకు చెందిన హమాలీలు, మరణించిన హమాలీల కుటుంబ సభ్యులు మహిళలు, హమాలీలు శ్రీనివాసరెడ్డి, శేషయ్య, సుబ్బారావు,నాగరాజు, బూషయ్య, వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, రంగయ్య,గురవయ్య పాల్గొన్నారు.

హెల్త్ సెక్రటరీల ధర్నాను జయప్రదం చేయాలి

యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేయుచున్న హెల్త్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న విజయవాడ నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వై. సురేష్, సిఐటియు జిల్లా నాయకులు టి.రాము, టి. మహేష్ కోరారు. మీడియాతో హెల్త్ సెక్రటరీల సమస్యల గురించి మంగళవారం వారు వెల్లడిం చారు. హెల్త్ సెక్రటరీలకు వైద్య ఆరోగ్య శాఖ పనులు మాత్రమే అప్పగించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. సెలవు మంజూరు విషయంలో ఒకే శాఖకు చెందిన అధికారికే బాధ్యత అప్పగించాలన్నారు. సాధారణ బదిలీలకు అవకాశం కల్పించి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ సెక్రటరీలకు రెగ్యులర్ ఎఎన్ఎంలతో సమానంగా సెలవులు, ఇతర సౌకర్యాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నాలో హెల్త్ సెక్రటరీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆధార్ నవీకరణను పటిష్టంగా నిర్వహించండి : జేసీ

అధికారులతో మాట్లాడుతున్న జేసీ ఆర్.గోపాలకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. జేసీ ఛాంబర్‌లో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దష్టి సారించాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, జిఎస్‌డబ్ల్యు, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలు పనిచేసేలా చూడాలన్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్‌రోల్ మెంట్ కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ విధానాన్ని అవలం భించా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించి నప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, ఐసిడిఎస్ పీడీ హేనా సుజన, ఉదయ్ సంస్థ ప్రతినిధులు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.